
విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
శనివారం 4 జూలై 2026

# తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి జరిగిన రోడ్డు ప్రమాదంపై సీబీఐ ఎంక్వయిరీ జరపాలి, కె.వి. రమణ

- ప్రాణాలతో బయటపడ్డ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి
- ఇది ఆకతాళీయమా? అరేంజ్మెంటా?
- కక్షపూరిత రాజకీయాలు మానుకోండి, కెవి రమణ

రాప్తాడు, జులై 3 (అనంత ప్రభ)

రాప్తాడు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి గురువారం రోజున తాడిపత్రి హైవేలో తన వాహనంలో వస్తుండగా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు ఎస్సార్ కన్స్ట్రక్షన్స్ కంపెనీకి సంబంధించిన ట్రిప్పర్ సడన్ గా రోడ్డుకు అడ్డం రావడం, ప్రకాష్ రెడ్డి వాహన డ్రైవర్ అప్రమత్తంగా ఉండడం వల్ల రెప్పపాటులో పెను ప్రమాదం తప్పింది.రెండు సంవత్సరాల కూటమి ప్రభుత్వంలో రాప్తాడు నియోజకవర్గంలో తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కుటుంబం పై జరుగుతున్న పరిణామాలను,టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్య వైఖరిని గమనిస్తే నిన్న జరిగిన ఘటన ఆకతాళీయం కాదు అరేంజ్మెంటే నన్న అనుమానం కలుగుతోంది.

వైయస్ జగన్మోహన్ రెడ్డి రాప్తాడు నియోజకవర్గ పర్యటనకు వచ్చినప్పుడు కూటమి ప్రభుత్వం తమ పోలీసు యంత్రాంగం వైఫల్యంతో హెలికాప్టర్ పై రాళ్లు విసిరిన ఘటనలో తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తో పాటు వైసీపీ కార్యకర్తలపై కేసులు పెట్టడం,దివంగత మహానేత రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని కూల్చివేయడం, దాదాపు ఒకటిన్నర సంవత్సరం క్రితం జరిగిన ఒక ఆత్మహత్య కేసును హత్య కేసుగా మార్చి,తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సోదరుడు రాజశేఖర్ రెడ్డిని జైలుకు పంపడం,రాష్ట్రవ్యాప్తంగా వైసిపి ఇచ్చిన పిలుపు మేరకు వెన్నుపోటుకు రెండు సంవత్సరములు కార్యక్రమంలో భాగంగా రాప్తాడు నియోజకవర్గ పరిధి యందుగల వడ్డిపల్లి నుంచి పాపం పేట వరకు కళ్యాణదుర్గం రోడ్డులో జరుగుతున్న ప్రదర్శన సందర్భంగా టిడిపి కార్యకర్తలు,కళ్యాణదుర్గం నుంచి అనంతపురానికి ఒక స్కూల్ బస్సులో వెళుతూ ప్రదర్శన కారులైన వైసీపీ కార్యకర్తలను అవహేళన చేస్తే ఆ ప్రదర్శనలో ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు బస్సు అద్దాలు పగలగొడితే, అదే సందర్భంలో అదే కార్యక్రమంలో కళ్యాణ దుర్గం లో ఉన్న మాజీ ఎంపీ రంగయ్య తో పాటు,ఆ ప్రదర్శన ముందు భాగంలో ఉండి ఆ సంఘటన జరిగిన విషయం కూడా తెలియని తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పై అక్రమంగా కేసు పెట్టడం లాంటి ఘటనలు చూసిన తర్వాత నిన్నటి దినం తాడిపత్రి హైవేలో జరిగిన ఘటన అనుకోకుండా జరిగిన ప్రమాదం కాదు పథకం ప్రకారం జరిగిందనే అనుమానం ఎవరికైనా కలుగుతుంది.ఒకవేళ ఇది అనుకోకుండా జరిగిన సంఘనే అయితే తెలుగుదేశం పార్టీ నాయకులకు ఇందులో ప్రమేయం లేకపోతే,పరిటాల సునీతమ్మ, సురేంద్రబాబు గారే సిబిఐ ఎంక్వయిరీ కి నిజాయితీగా పిలవాలి.సంబంధిత పోలీసులు నిష్పక్షపాతంగా ఈ ఘటనపై విచారణ చేయాలి,లేకుంటే అనుమానాలు మరింత బలపడతాయి.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేస్తూ,వైసీపీ నాయకులు,సోషల్ మీడియా కార్యకర్తల పై కక్ష సాధింపులు,అక్రమ కేసులు దాడులు,దహనాలు, ఎమర్జెన్సీని తలపించే విధంగా నిర్బంధకాండ కొనసాగుతూనే ఉన్నది.



సభ్య సమాజం తలదించుకునే విధంగా, ఆటవిక సమాజమా? లేక మానవ సమాజమా?అన్న అనుమానం కలుగుతున్నది.ప్రశాంతంగా ఉన్న అనంతపురం జిల్లాలో మనిషిని మనిషి చంపుకునే అనాగరిక చర్యల పునరావృతానికి తెలుగుదేశం నాయకులు కంకణం కట్టుకుంటున్నారు.ఎన్నికల్లో చెప్పిన మాటలను నెరవేర్చడంపై దృష్టి పెడితే మంచిది,లేకుంటే కూటమి ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవని భవిష్యత్తులో తప్పక మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని వైఎస్ఆర్సిపి గ్రేటర్ రాయలసీమ అధికార ప్రతినిధి, కెవి రమణ హెచ్చరించారు.

## కురుగుంటలో ధ్వంసమైన "పద్మశ్రీ మందకృష్ణ మాదిగ" బోర్డులు ఏర్పాటు

అనంతపురం, జూలై 3 (అనంత ప్రభ)



అనంతపురం.అనంతపురం రూరల్ మండలం కురుగుంట గ్రామానికి చెందిన బి.సి.ఆర్. దాస్, ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మరియు ఎం.ఆర్.పి.ఎస్./ఎం.ఎస్.పి జిల్లా కమిటీ ఉద్యమ సహచరులు రాప్తాడు శాసనసభ్యులు శ్రీమతి సునీతమ్మ గారికి వినతిపత్రం సమర్పించారు.

వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం, రాప్తాడు శాసనసభ్యులు శ్రీమతి పరిటాల సునీతమ్మ గారి ఆదేశాల మేరకు ఆర్‌డీఓ, తహసీల్దార్ మరియు మండల సర్వేయర్ శ్రీ రత్నాకర్ ఆధ్వర్యంలో సచివాలయ సర్వేయర్ల సహకారంతో మూడు రోజుల పాటు సర్వే నిర్వహించి, కొత్త లే అవుట్ ప్రకారం సర్వే పనులు పూర్తి చేసినట్లు తెలిపారు. ఆ సర్వే ఆధారంగా సర్వే నంబర్ 41/1లో ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన ఇరువై నాలుగు మంది కుటుంబాలకు కేటాయించిన ప్లాట్లలో కొన్నింటిని బాధితులకు అప్పగించడంతో, ఆ ప్రాంతంలో "పద్మశ్రీ మందకృష్ణ మాదిగ" పేరుతో బోర్డులు ఏర్పాటు చేసినట్లు వివరించారు.

అయితే, 2026 జూన్ 4వ తేదీ ఉదయం సుమారు 6 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు పెద్ద బోర్డు, చిన్న బోర్డును ధ్వంసం చేసి తీసుకెళ్లారని ఆరోపించారు. ఈ ఘటనపై జిల్లా పోలీసు సూపరింటెండెంట్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ఈ నేపథ్యంలో ధ్వంసమైన బోర్డులను వెంటనే పునరుద్ధరించడంతో పాటు, కొత్త లే అవుట్ ప్రకారం మిగిలిన పట్టాదారులకు మరోసారి సర్వే నిర్వహించి ప్లాట్ల కేటాయింపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించాలని రాప్తాడు ఎమ్మెల్యేను కోరారు.

అలాగే ఎమ్మెల్యేను పలుమార్లు కలిసి సమస్య వివరించాలని ప్రయత్నించినప్పటికీ, వ్యక్తిగత సహాయకుడు (పి.ఎ.) ద్వారా ఇప్పటివరకు అవకాశం లభించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తాము కూడా రాప్తాడు నియోజకవర్గానికి చెందిన వారేనని, కురుగుంట గ్రామ ప్రజలమేనని పేర్కొన్నారు.

ఎస్సీ వర్గీకరణ సాధనలో రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి పాత్రను అభినందిస్తూ, ఎం.ఆర్.పి.ఎస్ వ్యవస్థాపకులు "పద్మశ్రీ మందకృష్ణ మాదిగ" ఆధ్వర్యంలో ఎం.ఆర్.పి.ఎస్ 32వ వార్షికోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రికి "ఆత్మీయ సన్మానం" నిర్వహించనున్నట్లు తెలిపారు.

చివరిగా, 41/1 కొత్త లే అవుట్ ప్రకారం మిగిలిన పట్టాదారులకు కూడా త్వరితగతిన ప్లాట్లు కేటాయించి, పెండింగ్ పట్టాలు మంజూరు చేయడంతో పాటు, ఎమ్మెల్యే స్వయంగా ఎం.ఆర్.పి.ఎస్ కార్యకర్తలతో "ఎం.ఆర్.పి.ఎస్ ఆత్మీయ సమావేశం" నిర్వహించే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

వినతిపత్రం సమర్పించిన వారు:
- బి.సి.ఆర్. దాస్ -- రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్, ఎం.ఆర్.పి.ఎస్.
- జిల్లా కమిటీ ఉద్యమ సహచరులు
- నాగమ్మ
- శాంతి
- పద్మావతి
- మహిళా సంఘం ప్రతినిధులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మా యువనాయకుడు, సునీతమ్మ, నాకు హత్యారాజకీయాలు తెలియవు...ఎమ్మెల్యే అమిలినేని

అనంతపురం, జులై 3 (అనంత ప్రభ)

అనంతపురం నగరంలోని ఎస్సార్ గ్రాండ్ లో నేడు కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు, టీటీడీ బోర్డు మెంబర్, సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు, మడకశిర ఎమ్మెల్యే ఎమ్ ఎస్ రాజు, ధర్మవరం టీడీపీ పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ మీడియా సమావేశంలో మాట్లాడారు..

మా సంస్థ జిల్లాలోనే కాదు ఈ రాష్ట్రంతో పాటు అనేక రాష్ట్రాల్లో పనులు చేస్తోంది..

ఇది మా పెద్దలు స్థాపించింది కాదు మేము కష్టపడి 1983లో మా సంస్థను స్థాపించాం..

పనులు వేగంగా చెయడం వలన మేము బౌనసులు కూడా తీసుకోవడం జరిగింది.అనేక నేషనల్ హై వేలు వేయడం జరిగింది.. స్టాంపుల కుంభకోణం అంటారు.. అది సీఐడీ వాళ్ళు చూసుకుంటారు..మా క్రషర్ నుంచి బయటకు వస్తున్న వాహనం రోడ్డుపై వేగంగా వచ్చిన వాహనాన్ని చూసి పది మీటర్ల దూరంలో ఆపాడు అని అదే ప్రకాష్ రెడ్డి నోటి నుంచి చెబుతున్నాడు.. హైదరాబాద్ లో చక్రపాణి అనే వ్యక్తి ని చంపాడానికి వాహనాల్లో వెళ్ళింది నువ్వు.. నేను సౌమ్యుడు కాదు 1991లో మా దుకాణాలపై దాడులు చేసినా కూడా మేము ఎదుర్కొగలిగాం.మేము ఆనాడే భయపడలేదు..

నువ్వెందిరా పీకేది వెంట్రుక కళ్యాణదుర్గం రోడ్డు వేస్తుంటే అడ్డుకున్న నీ బావమరుదులు..అప్పటి ఎస్పీ మీ బావమరుదుల మీద కేసు పెడితే కాళ్ళ బేరానికి వచ్చింది నువ్వు కాదా..

నీ వెనక ఎవరున్నా ఏ మాత్రం భయపడేది లేదు..మా యువనాయకుడి గురించి మాట్లాడే అర్హత నీకు లేదు..నీకు ధైర్యం ఉంటే మాతో ఎదురుదురుగా కూర్చుందాం..

గతంలో హంద్రీనీవా కాలువ కాంట్రాక్టర్లు, సబ్ కాంట్రాక్టర్లను బెదిరించి ఇబ్బందులు పెట్టడం, ఘర్షణలు జరగడంతో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వమే తొలగించింది..

తిరిగి ఒక ఆగి ఉన్న లారిని వెనుక నుంచి స్కార్పియో వాహనం తగిలించుకుని తిరిగి నాపై కుట్ర జరుగుతోంది అంటూ గన్ మ్యాన్లు కావాలని అడిగితే పూర్తి ఎంక్వరీ చెస్తే ఇది కట్టుకదా అని తేల్చి గన్ మ్యాన్లను ఇవ్వలేదు అందుకే ఇప్పుడు కొత్త నాటకం తెరలేపారు..

కేవలం ఈ ప్రాంతంలో ఆగిన హంద్రీనీవా కాలువ పనులను పాత ధరలకే పనులు చేస్తుండటం చూసి కేవలం వారికి వచ్చే కమీషన్లు రాకుండా పోతాయని, అందులో సురేంద్ర బాబు గారికి మరింత గొప్ప పేరు వస్తుందనే భయం తోనే ఇలాంటి కుట్రలు చేస్తున్నావ్..



నీకు గన్ మ్యాన్లు కావాలంటే ఎస్పీని అడుగు, కలెక్టర్ గారికి విజ్ఞప్తి చెయ్, డీజీపీ గారిని కలసి విన్నవించుకో అంతే కానీ ఇలాంటి చౌకబారు ప్రయత్నాలు చేయొద్దు..

సత్యసాయి జిల్లా అధ్యక్షుడు, టీటీడీ బోర్డు మెంబర్, మడకశిర ఎమ్మెల్యే ఎమ్ ఎస్ రాజు ఉత్తర ప్రగాల్బాలు పలికి అటు రతము తొలడు, యుద్ధము చేసేది లేదు కానీ నేను గాని ఉంటే యుద్ధం వేరేలా ఉండేది అన్నట్టు మాట్లాడుతాడు ఈ ప్రకాష్ రెడ్డి.. ప్రకాష్ రెడ్డిని చంపెందుకు ఏకంగా మా యువ నాయకుడు నారా లోకేష్ గారు వచ్చి ఆపనిని ఎమ్మెల్యేలు సురేంద్ర బాబు గారికి, పరిటాల సునీత గారికి అప్పగించినట్లు మాట్లాడుతాడు..

నిన్ను చంపడానికి ఎవరు కుట్రలు చేయాల్సిన అవసరం లేదు..

మీ అన్న జైలుకు పోతే మీ పార్టీ నాయకులు ఎంతమంది వచ్చి అండగా నిలిచారో ముందు తెలుసుకో..మీ కార్యకర్తల మీదే నువ్వు కేసులు పెట్టి మాకాళ్ళదగ్గర ఉండాలని అనుకోవడం వల్లే వాళ్ళు నీకు దూరంగా ఉంటున్నారు.. నిన్ను నీ పార్టీలోనే ఏ ఒక్కరు గుర్తించడం లేదు అలాంటిది నువ్వు మా యువ నాయకుడి గురించి మాట్లాడటం అసభ్యంగా మాట్లాడుతావా..ఆబాష ఏంటి సభ్య సమాజంలో ఉన్నాము అన్న విషయం గుర్తుంచుకోవాలి.. నారా లోకేష్ గారి హరించి మాట్లాడే ముందు ఒక్క సారి నీ గుండెల మీద చెయ్యి వేసికుని ఆలోచించి మాట్లాడు కాబడ్దార్ ప్రకాష్ రెడ్డి

## కూటమి ప్రభుత్వం లో దళితులపైన దాడులు అరికట్టాలి

అనంతపురం, జులై 3 (అనంత ప్రభ)



రాష్ట్రంలో దళితులపై దాడులు, హత్యలు, అత్యాచారాల ఘటనలపై ప్రజాభిప్రాయాన్ని కూడగట్టేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్ ఆధ్వర్యంలో అనంతపురంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సహా పలువురు నాయకులు హాజరై ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అనంతపురం అంబేద్కర్ సర్కిల్‌లో వైసీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలో గత రెండేళ్లుగా దళితులపై జరుగుతున్న దాడులు, హత్యలు, అత్యాచారాలపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. ఈ కార్యక్రమానికి అనంతపురం జిల్లా వైసీపీ అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, సింగనమల నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు సంఘీభావంగా పాల్గొన్నారు.

రాష్ట్రంలో దాదాపు 20 మందికి పైగా దళితులు హత్యకు గురయ్యారని, పలువురు మహిళలు అత్యాచారాలకు గురయ్యారని నాయకులు ఆరోపించారు. విజయవాడ కృష్ణలంక పోలీస్ స్టేషన్‌లో సాయి కృష్ణ మృతి, పేరుపోగుల క్రాంతికుమార్ ఘటన, కర్నూలు జిల్లా కౌతాళంలో గంగమ్మ మరణం వంటి ఘటనలపై సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కేసులకు బాధ్యులైన అధికారులను వెంటనే సర్వీస్ నుంచి తొలగించి, బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. దళితుల హక్కుల పరిరక్షణకు సమాజంలోని అన్ని వర్గాలు ఏకమై ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## కైరో ప్రాక్టిక్ చికిత్స పేరున నడుపుతున్న వాటి పై వైద్య శాఖ మూకుమ్మడి దాడులు.

అనంతపురం, జులై 3 (అనంత ప్రభ)




అనంతపురంఈరోజు జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ఆధ్వర్యంలో దాడులు ,సీజ్........ అనంతపురం నగరంలో కైరో ప్రాక్టీక్ చికిత్స పేరు ఉన్న అనేక క్లినిక్లు రోగాలు నయం చేస్తామని ప్రభుత్వ అనుమతులు లేని వైద్య చికిత్స అందించడంతో కలెక్టర్ కు అందిన ఫిర్యాదుల మేరకు శుక్రవారం అసిస్టెంట్ కలెక్టర్ సుయాస్ కుమార్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఈ బి దేవి ముకుమ్మడి దాడి చేసి నాలుగు క్లినిక్లను సీజ్ చేయడం జరిగింది.

నగరంలోని సెకండ్ రోడ్డు, సప్తగిరి సర్కిల్, కళ్యాణదుర్గం రోడ్డు, సాయి నగర్ మొదటి క్రాస్ లలోని కైరో ప్రాక్టీక్ పేరున దీర్ఘకాల రోగాలకు, మోకాళ్ల నొప్పులకు చికిత్సలందిస్తామని సోషియల్ మీడియాలో ప్రచారం జరుపుకొంటూ వేలాది రూపాయలు వసూలు చేసి చికిత్స అందిస్తున్న విషయాన్ని పీజీ ఆర్ఎస్ ద్వారా కలెక్టర్ గారికి కొందరు ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ గారి ఆదేశాలతో ఆ క్లినిక్ ల పై అసిస్టెంట్ కలెక్టర్ మరియు వైద్య ఆరోగ్యశాఖ అధికారి మెరుపు దాడి చేసి, సీజ్ చేయడం జరిగింది. ప్రభుత్వ ఏపీఎంసీఈ చట్టానికి విరుద్ధంగా ప్రజారోగ్యన్ని దెబ్బతీసే విధంగా సంపాదనే లక్ష్యంగా వైద్యం అందిస్తే కఠిన చర్యలు తప్పవని అసిస్టెంట్ కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మాస్ మీడియా అధికారి లక్ష్మీనారాయణ, ఆరోగ్య విద్యాధికారి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

## శింగనమలలో బి ఎల్ ఏ (ఎస్ ఐ ఆర్ ) అవగాహన సదస్సు టిడిపి నాయకులు

శింగనమల, జూలై 3 (అనంత ప్రభ)

తెలుగుదేశం పార్టీ శింగనమల మండల పార్టీ కన్వీనర్ గోరంట్ల మారుతి నాయుడు ఆధ్వర్యంలో మండల స్థాయి బి ఎల్ ఏ (ఎస్ ఐ ఆర్) అవగాహన కార్యక్రమం శుక్రవారం పెరవలి గ్రామంలో నిర్వహించారు

శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు నియోజకవర్గ ఎస్ ఐ ఆర్పరిశీలకులు, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి పాల్గొన్నారు

ఈ సందర్భంగా నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో బూత్ లెవల్ ఏజెంట్లు ( బి ఎల్ ఏలు), క్లస్టర్ ఇన్‌చార్జ్లు, బూత్ కన్వీనర్లు, కో-కన్వీనర్లకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియ, ఓటరు జాబితా సవరణలు, విధివిధానాలపై అవగాహన కల్పించారు. ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పనిచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో న్యాయవాది ఈశ్వర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ గుర్రం లక్ష్మీనారాయణ, క్లస్టర్ ఇన్‌చార్జ్లు బండి పరశురాం, ఆదినారాయణ, మాజీ మండల పార్టీ అధ్యక్షులు గుత్తా ఆదినారాయణ, ఉల్లికల రంగారెడ్డి, మాసుల చంద్రమోహన్, కొయ్యగూర పెద్దన్న, మదిరేపల్లి రమణ, బండమీదపల్లి చంద్రారాయుడు, చెన్నయ్య, మాజీ సర్పంచ్ రాజు, బీఎల్ఏలు, యూనిట్ ఇన్‌చార్జ్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



AP 4PG 4- 7- 2026 SATURDAYqxp_Layout 1 04-07-2026 07:35 AM Page 2



## జోసెఫ్‌పై చర్యలు తీసుకోవాలని జనసేన నేతల ఫిర్యాదు




యాడికి, జులై 3 (అనంత ప్రభ)

జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ బచ్చలకూరి జోసెఫ్ అలియాస్ రావణ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ జనసేన పార్టీ యాడికి మండల నాయకులు శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐ శ్రీనివాసులకు ఫిర్యాదు చేశారు. జూన్ 29 నుంచి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఒక వీడియోలో జోసెఫ్ చేసిన వ్యాఖ్యలు పవన్ కళ్యాణ్‌ను కించపరిచేలా ఉండటంతో పాటు కుల, మతాల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. అలాగే ఆ వీడియో సోషల్ మీడియా వేదికలపై విస్తృతంగా ప్రచారం అవుతూ ప్రజల్లో అపోహలు సృష్టించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

అదేవిధంగా జోసెఫ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్న యూట్యూబ్ ఛానెల్‌లో కూడా అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపిస్తూ, ఆయనపై చట్టప్రకారం తక్షణమే చర్యలు తీసుకోవాలని జనసేన నాయకులు, కార్యకర్తలు తెలిపారు

## వివాహ వేడుకల్లో పాల్గొన్న బొంబాయి రమేష్ నాయుడు



యాడికి, జూలై 3 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన పలు శుభ కార్యక్రమాల్లో వైయస్ఆర్సీపీ ఎస్ ఇ సి సభ్యుడు బొంబాయి రమేష్ నాయుడు పాల్గొన్నారు. యాడికి లోని శ్రీ చౌడేశ్వరి దేవి కల్యాణ మండపంలో కోడి సురేష్ కుమారుడు నవీన్,నందిని వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం కోన రోడ్డులోని షాధీఖాన్ ఫంక్షన్ హాల్‌లో రొక్కరూకల ఓబిలేసు కుమారుడు మనోహర్,గీతిక వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం వీరన్నపల్లి గ్రామంలో కాయపాటి రఘురాముడు నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్, ఎంపీటీసీ సభ్యుడు వెంకటనాయుడు, గొడ్డుమర్రి రామ్మోహన్, అవుకు నాగరాజు, వైఎస్సార్సీపీ నాయకులు పొంతల కిట్టయ్య, ఓగేటి శ్రీరాములు, చిట్టెంరెడ్డి బాలిరెడ్డి, గుంత తిరుపతి, కాయపాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## జలధార పనులతో భూగర్భ జలాల పెరుగుదల సాధ్యం



యాడికి జూలై 3 (అనంత ప్రభ)

యాడికి మండలంలో జలధార కార్యక్రమం కింద చేపట్టిన అభివృద్ధి పనులను జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ సలీం శుక్రవారం ఎంపీడీవో వీరరాజుతో కలిసి పరిశీలించారు. వేములపాడు గ్రామంలో నిర్మించిన చెక్‌డ్యాంను సందర్శించి, ఇటీవల కురిసిన వర్షాలతో నీటితో నిండడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఇటువంటి నీటి సంరక్షణ పనులు భూగర్భ జలమట్టాన్ని పెంచి రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరుస్తాయని తెలిపారు. అనంతరం యాడికిలో ఫీడర్ ఛానల్ పనులు, కమలపాడులో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పండ్ల తోటల అభివృద్ధి పనులను పరిశీలించి, మొక్కల సంరక్షణపై అధికారులకు సూచనలు చేశారు. అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో చెక్‌డ్యాంలు, ఫీడర్ ఛానళ్లు, ఇంకుడు గుంతలు వంటి వర్షపు నీటి సంరక్షణ పనులను నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి పనిలో సాంకేతిక ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో ఏపీఓ మద్దిలేటి, జేఈ ఈశ్వర్‌రెడ్డి, సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి పంట నమోదు కార్యక్రమం



కూడేరు, జూలై 3 (అనంత ప్రభ)

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పంట నమోదు కార్యక్రమాన్ని 4-7-2026 తేదీ శనివారం రోజు నుండి కూడేరు మండల పరిధిలోని చోళసముద్రం,జయపురం గ్రామాలలో పంట నమోదు కార్యక్రమం నిర్వహించినట్లు అగ్రికల్చర్ ఎంపీఈఓ జ్యోతి తెలిపారు. ప్రతి రైతు క్షేత్రస్థాయిలో ఏ ఏ పంట వేశారు. ఎంత విస్తీర్ణంలో పంటలు సాగు చేశారు. రైతులు వేసిన పంటలు ఆధారంగా కచ్చితంగా పంట నమోదు చేయించుకోవాల్సి ఉంటుందని అగ్రికల్చర్ ఎంపీఈఓ జ్యోతి తెలిపారు

## ఉరవకొండ ప్రాజెక్ట్‌లో అంగన్‌వాడీ కార్యకర్త లకు,ఆయాలకు నియామక పత్రాలను అందజేసిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి వర్యులు శ్రీ పయ్యావుల కేశవ్



ఉరవకొండ, జులై 3 (అనంత ప్రభ)

ఉరవకొండ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని ఐదు మండలాల నుండి ఎంపికైన 23 మంది అంగన్‌వాడీ ఆయాలలో 19 మందికి రాష్ట్ర గౌరవ రాష్ట్ర ఆర్థిక శాఖ ఉప్రణాళిక, వాణిజ్య పనులు మరియు శాసన సభ వ్యవహారల శాఖ మంత్రి వర్యులు శ్రీ పయ్యావుల కేశవ్ గారి చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు.

అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు అందజేసిన కుక్కర్లను కూడా మంత్రి పయ్యావుల కేశవ్ గారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నూతనంగా నియమితులైన ఆయాలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులు,బాలింతలకు మరింత నాణ్యమైన సేవలు అందించేందుకు అంకితభావంతో పనిచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ సాజిదా గారు, ఉరవకొండ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ డాక్టర్ బి. ఎన్. శ్రీదేవి గారు, సూపర్‌వైజర్లు అరుణ గారు, ధనశేఖర్ గారు, అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారులి

## మిత్రుడి స్మారకార్థం ప్రతిభకు ప్రోత్సాహం



యాడికి, జూలై 3 (అనంత ప్రభ)

యాడికి మండల కేంద్రానికి చెందిన దివంగత అహరోన్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన మిత్రులు యాడికిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతి సంవత్సరం పదో తరగతి వార్షిక పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను నగదు బహుమతులతో ప్రోత్సహించే కార్యక్రమాన్ని నిర్వహించారు. 2025, 2026 విద్యా సంవత్సరానికి గాను పదో తరగతి పరీక్షల్లో అత్యధికంగా 584 మార్కులు సాధించి ప్రథమ స్థానం పొందిన టి. అనిల్ కు రూ. 10,000 నగదు బహుమతితో పాటు మెమెంటును అహరోన్ బాబు మిత్రులు వి. కుమార్, ఎ. సురేష్, ఎస్. సునీల్ అందజేశారు. ఈ సందర్భంగా ఎ. సురేష్ మాట్లాడుతూ అహరోన్ బాబు ఇదే పాఠశాలలో విద్యాభ్యాసం చేసి, అనంతరం ఇదే పాఠశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించారు. యాడికి గ్రామ అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన ఆయన కరోనా కాలంలో అకాల మరణం చెందడం అందరికీ తీవ్ర విషాదాన్ని కలిగించింది. అతని ఆశయాలను కొనసాగిస్తూ ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడం తమ బాధ్యతగా భావిస్తున్నాం అని తెలిపారు. అనంతరం అహరోన్ బాబు ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించారు. అమిలినేని కులశేఖర్ మాట్లాడుతూ మంచి మిత్రుడిని కోల్పోవడం ఎంతో బాధాకరమని పేర్కొంటూ, విద్యార్థులు విద్యతో పాటు మంచి విలువలు, సామాజిక బాధ్యతలను అలవరచుకోవాలని సూచించారు. అమిలినేని వెంకటనాయుడు స్మారకార్థం ఆయన సతీమణి లక్ష్మీదేవి పదో తరగతి పరీక్షల్లో 561 మార్కులు సాధించి ద్వితీయ స్థానం పొందిన బడిగించుల జాహ్నవికి రూ. 5,000 నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉన్నత ఫలితాల దిశగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయునికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయలచెరువు లయన్స్ క్లబ్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, సాగిబండ అరుణ్ బాబు, షేక్ హాజీ, బాలిరెడ్డి, పప్పు నరేష్ తదితరులు పాల్గొన్నారు

## కపటి గ్రామంలో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం



ఆదోని, జూలై 3 (అనంత ప్రభ)

ఆదోని మండలం కపటి గ్రామంలో చాలా కాలంగా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సమస్యకు ఎట్టకేలకు శాశ్వత పరిష్కారం లభించింది. ఈడిగ ఈరన్న గౌడ్ ఇంటి సమీపంలో డ్రైనేజీ కనెక్టివిటీ లేకపోవడంతో మురుగునీరు నిలిచిపోయి స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని గ్రామస్థులు బీజేపీ మండల అధ్యక్షుడు బెలగల్ ఉషా రాజు దృష్టికి తీసుకెళ్లగా, ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి సహకారంతో సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టించారు. అనంతరం అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ కనెక్టివిటీ ఏర్పాటు చేయడంతో మురుగునీరు సక్రమంగా ప్రవహించడం ప్రారంభమైంది. దీంతో ఎన్నో రోజులుగా గ్రామ ప్రజలను వేధిస్తున్న సమస్య పూర్తిగా పరిష్కారమై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బెలగల్ ఉషా రాజు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, ప్రతి గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సవరప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ రాజబాబు, ఈడుగా చంద్రశేఖర్, లక్ష్మన్న గౌడ్, వీరన్న గౌడ్, రాజేంద్ర, కైపాల్ తదితరులు పాల్గొన్నారు

## ఆదోని, పరిసర ప్రాంతాల్లో వెడ్డింగ్ సందడి వధూవరులను ఆశీర్వదించిన జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ



ఆదోని, జూలై 3 (అనంత ప్రభ)

ఆదోని పట్టణం, పరిసర ప్రాంతాల్లో జరిగిన పలు వివాహ వేడుకల్లో కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహ మండపాలకు చేరుకున్న ఆమెకు నిర్వాహకులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి దాంపత్య జీవితం సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, ఆనందోత్సాహాలతో, ఐశ్వర్యసంపదలతో చిరకాలం క్షేమంగా సాగాలని ఆకాంక్షించారు. అనంతరం ఇరు కుటుంబాల పెద్దలను, బంధుమిత్రులను ఆప్యాయంగా పలకరించి శుభాభినందనలు తెలిపారు. స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆమె హాజరుతో వెడ్డింగ్ మరింత శోభాయమానంగా మారగా, వధూవరుల కుటుంబ

## అమరావతి పేరు మార్చాలన్న జగన్ వ్యాఖ్యలు ఖండనీయం: ఆది గుడిసె కృష్ణమ్మ




ఆదోని, జూలై 3 (అనంత ప్రభ)

అమరావతి పేరును మార్చాలన్న మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వ్యాఖ్యలు రాష్ట్ర ప్రజల మనోభావాలను దెబ్బతీసేవని టీడీపీ కర్నూలు జిల్లా ఇన్‌చార్జి ఆది గుడిసె కృష్ణమ్మ విమర్శించారు. శుక్రవారం ఆదోనిలోని తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. అమరావతి పేరును మార్చి మరో పేరు పెట్టాలనే ఆలోచన ప్రజలకు ఆమోదయోగ్యం కాదన్నారు. అలాంటి నిర్ణయాలు జగన్‌కు, ఆయన అనుచరులకు మాత్రమే నచ్చవచ్చని విమర్శించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు పెట్టుబడులు తీసుకువస్తూ పరిశ్రమల స్థాపన, యువతకు ఉపాధి కల్పనపై దృష్టి సారించారని చెప్పారు. రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్న ప్రభుత్వానికి ప్రజల పూర్తి మద్దతు ఉందన్నారు. పాదయాత్ర సమయంలో అమరావతి రైతులకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ నిలబెట్టుకోలేదని ఆరోపించారు. రైతుల పక్షాన ఉంటామని చెప్పి చివరకు వారిని మోసం చేశారని, అమరావతి విషయంలో పలుమార్లు మాట మార్చిన విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసన్నారు. అమరావతి రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని, ఆ పేరును మార్చే ప్రయత్నాలను ప్రజలు ఎన్నటికీ అంగీకరించరన్నారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు అండగా నిలవాలని ఆది గుడిసె కృష్ణమ్మ పిలుపునిచ్చారు

## నాగపూజిత వివాహ వేడుకకు హాజరైన మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి



కూడేరు, జులై 3 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని పి. నారాయణపురం గ్రామానికి చెందిన ఎంపీపీ ఎం నారాయణరెడ్డి అన్న హనుమంతురెడ్డి కుమార్తె నాగ పూజాత వెడ్స్ జెస్వంత రెడ్డి మల్లికా ఏ.సి. కన్వేషన్ శంషాబాద్, హైదరాబాదులో వైభవంగా జరిగింది. ఈ వివాహ శుభ కార్యానికి ఉరవకొండ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వై. విశ్వేశ్వర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డీ ధనంజయ్ రెడ్డి , జిల్లా అధికార ప్రతినిధి సిపి వీరన్న, కూడేరు ఎంపీపీ నారాయణ రెడ్డి, మండల ప్రెసిడెంట్ జెల్లిపల్లి రామచంద్ర రెడ్డి,మంజునాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సంగమేశ్వర స్వామి హుండీ లెక్కించిన ఆలయ కమిటీ




కూడేరు, జులై 3 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని శ్రీ జోడు లింగాల సంగమేశ్వర స్వామి దేవస్థానం నందు హుండీలలో భక్తులు సమర్పించిన ముడుపులు, కానుకలను జిల్లా దేవాదాయ శాఖ అధికారి ఆ వన్నూరుస్వామి పర్యవేక్షణ లో హుండీలను లెక్కించగా రూ 383698-00 ( మూడు లక్షల ఏనభై మూడు వేల ఆరు వందుల తొంబై ఎనిమిది రూపాయలు ) ఆదాయం వచ్చినట్లు ఎండోమెంట్ అధికారి సాకే రమేష్ బాబు తెలిపారు. ఈ మొత్తం 5నెలలకు గాను వచ్చింది. ఈ కార్యక్రమంలో పీఏసీ చైర్మన్ జయప్రకాష్, కొత్తపల్లి బొమ్మయ్య, బాట వెంకటేష్, సంగప్ప , అర్చకులు, మహేష్ స్వామి, గ్రామస్తులు, ఆలయ సిబ్బంది సాయినాథ్,సునీత తదితరులు పాల్గొన్నారు

## ఐటీ, విద్యాశాఖమంత్రి నారా లోకేష్ ఉండవల్లిలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



శింగనమల, జూలై 3 (అనంత ప్రభ)

ఐటీ, విద్యాశాఖమంత్రి నారా లోకేష్ ఉండవల్లిలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ . ఈ సందర్భంగా వారితో శింగనమల నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులు, సమస్యల గురించి ప్రస్తావించారు, ముఖ్యంగా వెస్ట్ నరసాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం గురించి వినతి పత్రం అందజేశారు. అలాగే, నియోజవర్గ వ్యాప్తంగా ఉన్న బాలికల పాఠశాలలో వాష్ రూమ్స్ అభివృద్ధితో పాటు ఇతర పాఠశాలలో లోనెలకొన్న చిన్న చిన్న సమస్యల గురించి మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లగా, మంత్రి. సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు .

వీటితోపాటు ప్రస్తుతం నియోజకవర్గంలో జరుగుతున్న అన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి మంత్రి లోకేష్ వివరించారు.

## అంగన్వాడి ఆయా నియామక పత్రాలను అందజేసిన రాష్ట్ర ఆర్థిక మంత్రి



కూడేరు, జులై 3 (అనంత ప్రభ)

ఉరవకొండ ఐసిడిఎస్ ప్రాజెక్టు కూడేరు సెక్టార్ పరిధిలోని అరవకూరు గ్రామంలో ఖాళీగా ఉన్న అంగన్వాడి ఆయా పోస్టులను ఎట్టకేలకు భర్తీ చేశారు. అరవకూరు గ్రామ అంగన్వాడి ఆయా గా గొర్ల ప్రవల్లిక అరవకూరు ఎస్సీ కాలనీ నందు ఎం. నవిత అంగన్వాడీ ఆయా గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చేతులు మీదగా అంగన్వాడీ ఆయా పోస్ట్ లు నియామక పత్రాలు ను శుక్రవారం రోజున వారికి అందజేశారు. ఈ నియామక పత్రాలు అందుకున్న గొర్ల ప్రవల్లిక, ఎం. నవిత రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల టీడీపి నాయకులు మాజీ సర్పంచ్ కురుగుంట ప్రసాద్, పుట్టానరేష్, గ్రామ టీడీపీ నాగన్న,కురుబ శ్రీనివాసులు,బందీ సంగప్ప,డీలర్ విజయ్,సుబ్బారాయుడు, బట్టి సంగప్ప, ఓజారప్ప, ఓబులేసు,ఈశ్వరయ్య,గొర్ల గిరి నారాయణ,కురుబ ఆంజనేయులు, సిద్ధప్ప,శ్రీనివాసులు,నవిన్,తదితరులు పాల్గొన్నారు




AP 4PG 4- 7- 2026 SATURDAYqxp_Layout 1 04-07-2026 07:35 AM Page 3









# ఆశ్చర్యపరుస్తున్న హైదరాబాదీ ఇడ్లీ



స్విగ్గీ ఆర్డర్లలో ఇడ్లీయే రాజానండి బాబూ.. అల్పాహారాల్లో ఇడ్లీకి ఉన్న క్రేజ్ అలాంటిదండి మరి..!

ఎందుకటే గత ఏడాది కాలంలో దేశవ్యాప్తంగా 3.3 కోట్ల ప్లేట్లను ఆ సంస్థ పంపిణీ చేసింది. అల్పాహార ప్రియుల్లో ఆ ఇడ్లీకి ఉన్న క్రేజ్ ఎంతో తన నివేదికలో వివరించింది. అంతేకాదు.. ఈ సిగ్గీ ద్వారానే హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి అరుదైన రికార్డు సొంత చేసుకున్నాడు. ఆ విశేషాలంటో చదివేద్దామా?

ఇడ్లీ.. ఇడ్లీ.. ఇడ్లీ.. అవును! ఇడ్లీకి ఉన్న క్రేజే వేరు. పూర్వకాలం నుంచి అల్పాహారంగా దీనినే తీసుకుంటున్నారు. ఇడ్లీ లేని హొటలూ ఉండదు. బెంగళూరు వాసులు రవ్వ ఇడ్లీలు, చెన్నై వాసులు నెయ్యి, పొడి ఇడ్లీలు ఇష్టపడితే.. హైదరాబాద్ వాసులు కారం పొడి, నెయ్యి, చట్నీలతో కూడిన ఇడ్లీలు ఇష్టపడతారు. అందుకే ఈ ఇడ్లీలకు ఎక్కడైనా డిమాండ్ ఉంటుంది. వీటి ద్వారా హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి ఓ అరుదైన రికార్డును సొంతం చేసుకున్నాడు.

ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సంస్థ స్విగ్గీ ద్వారా గత ఏడాది కాలంగా రూ.ఆరు లక్షలను కేవలం ఇడ్లీల కోసమే ఖర్చు చేశాడంట. ఇడ్లీలంటే తనకు ఎంత ఇష్టమో ఈ రికార్డు ద్వారా నిరూపించాడు. తన కోసమే కాదు.. తన కుటుంబసభ్యులు, స్నేహితుల కోసం ఏడాది మొత్తంలో 8428 ప్లేట్ల ఇడ్లీలను ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేశాడు. ఒక్క హైదరాబాద్‌లోనే కాదు.. తాను ఎక్కడికి వెళితే అక్కడ స్విగ్గీలో ఆర్డర్ ఇచ్చేయడం ఈయనకు అలవాటు.

ప్రపంచ ఇడ్లీ దినోత్సవం నాడు ఇడ్లీ ఆర్డర్లపై నిర్వహించిన అధ్యయన నివేదికను స్విగ్గీ సంస్థ విడుదల చేసింది. మరోవైపు ఈ సంస్థ గత ఏడాదికాలంలో దేశవ్యాప్తంగా 3.3 కోట్ల ప్లేట్ల ఇడ్లీలను పంపిణీ చేసినట్టు తెలిపింది. ఆ నివేదిక ప్రకారం ఎక్కువ ఇడ్లీలను ఆర్డర్ చేసిన నగరాల్లో బెంగళూరు, హైదరాబాద్, చెన్నై మొదటి మూడు స్థానాల్లో నిలిచినట్టు తెలిపింది.

కోల్‌కతా, కొచ్చి, ముంబై, కోయంబత్తూరు, పుణే, వైజాగ్, ఢిల్లీ నగరాలు నాలుగు, ఐదు, ఆరు, ఏడు, ఎనిమిది, తొమ్మిది, పది స్థానాల్లో ఉన్నాయి. చెన్నై, హైదరాబాద్, బెంగళూరు, కోయంబత్తూరు, ముంబై వాసులు డిన్నర్‌గా కూడా ఇడ్లీని ఎక్కువ ఇష్టపడుతున్నట్టు స్విగ్గీ తన సర్వేలో వెల్లడించింది.

చాలా మంది రాత్రి పూట టిఫిన్‌చేసే వాళ్లు కూడా ఇడ్లీపైనే మక్కువ చూపిస్తున్నట్టు ఫుడ్ డెలవరీ సంస్థ స్విగ్గీ పేర్కొంది. అయితే అల్పాహార ఆర్డర్స్‌లో మసాలా దోశ మాత్రం ఫస్ట్ ప్లేస్‌లో ఉంటే, ఇడ్లీ దానిని అనుసరిస్తోంది.

# మామిడిపండుతో టేస్టీ అండ్ సింపుల్ రెసిపీలు

సీజనల్ ఫ్రూట్ మామిడిపండు. వేసవిలో మాత్రమే దొరికే ఈ పండును కచ్చితంగా తినమని చెబుతారు పోషకాహార నిపుణులు. విటమిన్ సి, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, ఫైటో న్యూట్రియెంట్లు అధికంగా ఉంటాయి. ఇది తినడం వల్ల మన శరీరం ఇనుమును సులువుగా శోషించుకుంటుంది. జీర్ణ క్రియను మెరుగుపరుస్తుంది. రోగనిరోధక వ్యవస్థకు మామిడిపండు ఎంతో అవసరం. అలాగే బరువు తగ్గించే డైట్ లో కూడా ఇది ఒక భాగం. వీటిని తింటూ బరువును సులువుగా తగ్గొచ్చు. వైద్యులు కూడా ఆరోగ్యకరమైన ఆహారాన్ని తింటూ బరువు తగ్గమని సూచిస్తారు. మామిడి పండుతో సింపుల్‌గా చేసుకునే రెసిపీలు ఇవిగో. వీటిని పెద్దగా వండాల్సిన అవసరం లేదు.

మామిడిపండు ఓట్స్ స్మూతీ
ఓట్స్ – రెండు స్పూన్లు
మామిడిపండు – ఒకటి
చియా సీడ్స్ – ఒక స్పూన్
నీళ్లు – ఒక గ్లాసు

తయారీ ఇలా
1. స్టవ్ మీద కళాయియి పెట్టి అందులో ఒక గ్లాసు నీరు వేయాలి.
2. ఆ నీళ్లలో ఓట్స్, చియా సీడ్స్ వేసి ఉడికించాలి అవి మెత్తగా అయ్యాక చల్లారనివ్వాలి.
3. ఈ మొత్తం మిశ్రమాన్ని బ్లెండర్లో వేసి జ్యూస్ లా చేసుకోవాలి. 4. ఆ మిశ్రమాన్ని ఒక గ్లాసులో వేసి పైన మామిడి పండు ముక్కలను వేసుకోవాలి. మామిడి పండు ఓట్స్ స్మూతీ రెడీ అయినట్టే.

కొబ్బరితో మామిడిపండు ఓట్ మిల్
లేత కొబ్బరి – 50 గ్రాములు
కొబ్బరి పాలు – అర గ్లాసు
ఓట్స్ – అర కప్పు
మామిడిపండు ముక్కలు – అరకప్పు
డ్రై ఫ్రూట్స్ తరుగు – గుప్పెడు
తేనె – ఒక స్పూను
యాలకుల పొడి – చిటికెడు

1. ఒక గిన్నెలో పైన చెప్పిన అన్ని పదార్థాలను వేసి బాగా కలిపి రాత్రంతా ఉంచాలి.
2. గిన్నెపై మూత పెట్టడం మర్చిపోవద్దుచ లేదా ఫ్రిడ్జ్ లో పెట్టినా మంచిదే.
3. ఉదయం లేచాక వాటిని అల్పాహారంగా తింటే ఆరోగ్యానికి మంచిది. రుచి కూడా అదిరిపోతుంది.

మామిడి సలాడ్
వర్జిన్ ఆలివ్ ఆయిల్ – ఒక స్పూను
పాలకూర – గుప్పెడు
మామిడిపండు – ఒకటి
తేనె – ఒక స్పూను
మిరియాల పొడి– చిటికెడు

1. పాలకూర ఆకులను బాగా కడిగి సన్నగా తురుముకోవాలి.
2. మామిడిపండును కూడా సన్నగా తరగాలి.
3. సలాడ్ చేయడానికి ఒక గిన్నెను తీసుకొని అందులో ఆలివ్



ఆయిల్ వేసి గిన్నె కింద అడుగుభాగానికి బాగా పట్టించాలి.
4. ఆ గిన్నెలో పాలకూర తరుగును, మామిడిపండు తరుగును వేయాలి.
5. వాటిని బాగా కలపాలి. తేనే, పెప్పర్ కూడా చల్లి బాగా కలుపుకోవాలి.
6. ఆలివ్ ఆయిల్‌ను పైన చల్లుకొని సలాడ్ తినాలి.
ఈ మామిడి సలాడ్ కంటికి, చర్మానికి, మెదడుకు, కాలేయ పనితీరుకు మేలు చేస్తుంది.

# దగ్గుతో బాధపడుతుంటే కేవలం 10 నిమిషాల్లో ఇలా సిరప్‌ను ఇంట్లోనే తయారు చేసుకోండి

వాతావరణంతో పాటు వచ్చే రోగాల్లో ముఖ్యమైనవి జలుబు, దగ్గు, జ్వరం, అలెర్జీలు. వీటిలో అతి సాధారణంగా జలుబు, దగ్గు ఎక్కువ మందిని ప్రభావితం చేస్తాయి. మార్కెట్లో దొరికిన దగ్గు సిరప్‌లనే ఎక్కువ మంది వినియోగిస్తారు. అయితే పూర్వం ఈ దగ్గు సిరప్‌లు ఏవి ఉండేవి కాదు. వారు ఇంట్లోనే దగ్గుకు ఔషధాన్ని తయారు చేసుకొని తాగేవారు. కేవలం కొన్ని నిమిషాల్లోనే ఇది తయారైపోతుంది. ఎలాంటి సైడ్ ఎఫెక్టులూ ఉండవు. కాబట్టి సహజ పద్ధతిలో మీరు కూడా ఇంట్లోనే ఇలా దగ్గు సిరప్ తయారు చేసుకొని తాగితే మంచిది.

ఇంట్లోనే దగ్గు ఔషధం తయారీకి ఐదు పదార్థాలు కావాలి. తేనే, మిరియాలు, తులసి, అల్లం,



నిమ్మకాయ వంటి వాటితో ఈ ఔషధాన్ని తయారు చేస్తారు. వీటన్నింటిలో కూడా విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో నొప్పిని, మంటను నయం చేస్తాయి. శ్వాసకోశ సమస్యలను దూరం చేస్తాయి. చల్లని వాతావరణంలో వచ్చే వ్యాధులతో పోరాడుతాయి. వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి.

తయారీ ఇలా..
ఈ దగ్గు సిరప్ తయారు చేయడానికి ముందుగా కళాయిని స్టవ్ మీద పెట్టండి. ఆ కళాయిలో ఒక కప్పు నీరు, రెండు టేబుల్ స్పూన్ల అల్లం తరుగు, తరిగిన నిమ్మకాయ ముక్కలను వేయండి. మిశ్రమం సగానికి తగ్గేవరకు చిన్న మంట మీద మరిగించండి. తరువాత అర స్పూను మిరియాల పొడిని జోడించండి. అందులోనే నాలుగు తులసి ఆకులు వేసి మరిగించండి. తర్వాత స్టవ్ కట్టేయండి. గోర-ువెచ్చగా మారాక ఒక స్పూను తేనెను అందులో కలపండి. ఆ మిశ్రమాన్ని ఒక సీసాలో వేసి భద్రపరుచుకోండి. మూడు పూటలా భోజనం చేశాక ఒక టేబుల్ స్పూన్ ఔషధాన్ని తాగండి. ఇలా వారం రోజులపాటు ఈ ఔషధాన్ని సేవిస్తే దగ్గు సహజసిద్ధంగానే తగ్గిపోతుంది. సాధారణంగా వచ్చే దగ్గు అయితే ఈ ఔషధాలకు నయం అవుతుంది. ఈ ఔషధానికి దగ్గు నయం కాకుండా ఉంటే అది తీవ్రమైనదిగా పరిగణించవచ్.చు అప్పుడు వైద్యులను కలిసి అల్లోపతి మందులను వాడండి.

దగ్గు మందుల వల్ల తీవ్రమైన సైడ్ ఎఫెక్టులు వస్తున్నట్టు ఇప్పటికే ఎన్నో వార్తలు వచ్చాయి. కొన్ని దేశాల్లో కొన్ని రకాల దగ్గు మందులను నిషేధించారు. దానికి కారణం అందులో వాడుతున్న కొన్ని రసాయన సమ్మేళనాలే. ఇలా ఇంట్లోనే సహజసిద్ధంగా దగ్గు ఔషధాన్ని తయారు చేసుకుంటే, ఎలాంటి సైడ్ ఎఫెక్టులు ఉండవు. చెడు ప్రభావాలు పడవు. ఈ మందు మీకు సరిగా పనిచేయకపోయినా, దీనివల్ల కలిగే నష్టం మాత్రం ఉండదు. కాబట్టి ఒకసారి దగ్గుకు ఈ ఔషధాన్ని తయారు చేసుకొని వాడి చూడండి. మీకు దీని వల్ల దగ్గు తగ్గితే భవిష్యత్తులో అల్లోపతి మందులు వాడాల్సిన అవసరం ఉండదు.

# మామిడిపండుతో మిల్క్‌షేక్.. వెరీ

పాలు ఆరోగ్యానికి చాలా మంచిది. ఏకాలమైనా వీటిని తీసుకోవాల్సిందే. అయితే, ఎండాకాలంలో పాలని వేడిగా తీసుకునే బదులు చల్లగా తాగితే బావుంటుంది కదా. అందుకే బెస్ట్ సమ్మర్ స్పెషల్ 5 మిల్క్ షేక్స్ చూడండి. వీటిని మీ డైట్‌లో చేర్చుకోండి.

డేట్ వాల్‌నట్ మిల్క్ షేక్

కావాల్సిన పదార్థాలు..

6 ఖర్జూరాలు 1 టేబుల్ స్పూన్ ఎండు ద్రాక్ష, 5 వాల్‌నట్స్ 1 కప్పు చల్లని పాలు.
తయారీ విధానం.. గిన్నెలో ఖర్జూరం, వాల్‌నట్స్, ఎండుద్రాక్ష వేయాలి. అరకప్పు వేడి నీటిని పోసి వాటిని 15 నిమిషాల పాటు నానబెట్టండి. నీటిని తీసి డేట్స్, వాల్‌నట్స్, ఎండుద్రాక్షలు వేసి బ్లెండ్ చేయండి. 1 కప్పు చల్లని పాలని బ్లెండర్ పోసి బాగా కలపండి. అంతే డేట్ వాల్‌నట్ మిల్క్ షేక్ రెడీ.

యాపిల్ బనానా మిల్క్ షేక్..
కావాల్సిన పదార్థాలు..

1 చిన్న ఆపిల్, 1 అరటిపండు, అర టీస్పూన్ యాలకుల పొడి, 1 కప్పు పాలు, 1 టేబుల్ స్పూన్ తేనె.

తయారీ విధానం..

యాపిల్, అరటిపండు తొక్కని తీసి ముక్కలుగా కట్ చేసి బ్లెండర్‌లో వేయండి. ఇప్పుడు తేనె, యాలకుల పొడి కూడా వేయాలి. దీనంతటిని మెత్తగా మిల్క్‌షేక్‌లా అయ్యే వరకూ బ్లెండ్ చేసి సర్వ్ చేయడమే.

మ్యాంగో మిల్క్ షేక్..
కావాల్సిన పదార్థాలు..
1 మామిడి పండు 1 కప్పు పాలు, 5 జీడిపప్పులు, 1 టేబుల్ స్పూన్ తేనె, చిటికెడు కుంకుమ



పువ్వు, తయారీ విధానం..

ఇప్పుడు బ్లెండర్‌లో మామిడిపండు, పాలు, జీడిపప్పు, చక్కెర, కుంకుమపువ్వు వేయండి. మెత్తగా షేక్‌ల చేయండి. దీనిని గ్లాసులో పోసి మామిడి పండు ముక్కలతో గార్నిష్ చేయండి.

డ్రై ఫ్రూట్ మిల్క్ షేక్..

డ్రై ఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా మంచిది. అందుకే, సమ్మర్‌లోనూ వీటిని షేక్స్‌లో వాడొచ్చు. అందుకోసం ఏమేం కావాలంటే..

10 జీడిపప్పులు, 5 బాదంపప్పులు, 5 పిస్తా పప్పులు 1 టీ స్పూన్ నానబెట్టిన ఎండుద్రాక్ష, 1 కప్పు పాలు 2 టీ స్పూన్ చక్కెర మీరు మరింత హెల్దీగా తాగాలనుకుంటే తేనె కూడా తీసుకోవచ్చు. చిటికెడు కుంకుమపువ్వు.
తయారీ విధానం.. ఓ గిన్నెలో జీడిపప్పు, బాదం, పిస్తా వేసి పావు కప్పు పాలు పోసి 10 నిమిషాలు నాననివ్వండి. ఇప్పుడు మిగిలిన పాలతో కలిపి బ్లెండ్ చేయండి. ఇప్పుడు కుంకుమపువ్వు, తేనె కూడా వేసుకి మెత్తగా మిల్క్ షేక్ చేసుకోండి. అంతే టేస్టీ మిల్క్ షేక్ రెడీ అయినట్లే.

# వేసవి తాపాన్ని తగ్గించి చల్లగా ఉంచే సూపర్ ఫుడ్స్



సూర్యుడి నెత్తి మీదకు చేరి చెమటగా మారి నాట్యమాడేస్తున్నాడు. వేసవి ఉక్కపోత నుంచి బయట పడటం చాలా కష్టం. కొంతమందికి అయితే చెమటలు కారుతూనే ఉంటాయి. ఫ్యాన్, ఏసీ, కూలర్ ముందే కూర్చుని సేద తీరతారు. చల్లని ఐస్ క్రీమ్స్, డ్రింక్స్ తాగితే పొట్ట కూడా హాయిగా ఉంటుంది. కొన్ని ఆరోగ్యకరమైన ఆహారాలు ఈ వేసవిలో శరీరానికి సరిపోకపోవచ్చు. కానీ కొన్ని మాత్రం శరీరాన్ని చల్లగా ఉంచుతాయై. వేడిని సహజంగా తగ్గించడంలో మీకు సహాయపడే కొన్ని సూపర్ ఫుడ్స్ ఇవే. వీటిని తీసుకుంటే మండే ఎండలో కూడా చల్లగా ఉండవచ్చు.

- ఖుస్ గడ్డి నుంచి తయారు చేసేది ఖుస్ షర్బత్. ఇది మిమ్మల్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. అధిక వేడి వల్ల కళలు ఎర్రగా మంటలు అనిపిస్తాయి. ఆ ఫీలింగ్ తగ్గాలంటే ఖుస్ షర్బత్ తాగాల్సిందే.

- శరీరాన్ని చల్లబరిచే మరొక అద్భుతమైన పదార్థం సబ్జా. ఒక బాటిల్ నీళ్ళలో సబ్జా గింజలు వేసుకుని తాగుతూ ఉంటే చాలా బాగుంటుంది.

- కోకుమ్ జ్యూస్ తాగితే శరీరంలోని వేడి, మంట తగ్గించడానికి ఇదొక గొప్ప మార్గం. శరీరాన్ని చల్లబరుస్తుంది. నిర్జలీకరణాన్ని తగ్గిస్తుంది. వడదెబ్బ నుంచి రక్షణగా నిలుస్తుంది.

- బార్లీ నీరు నిర్జలీకరణాన్ని నివారించడంలో సహాయపడుతాయి. పుదీనా, కొత్తిమీర ఆకులు శరీరంలోని వేడిని తొలగిస్తాయి. శరీరంలోని వ్యర్థాలను తొలగించేస్తాయి.

ఇవి మీకు చల్లదనాన్ని మాత్రమే కాదు ఆరోగ్యాన్ని ఇస్తాయి. వేసవిలో ఈ ఉత్తమమైన ఆహారాలు చాలా తేలికగా ఉంటాయి. మిమ్మల్ని రిఫ్రెష్ గా ఉంచుతాయి. వేడిని దూరం చేస్తాయి. ఇవే కాదు కాలానుగుణమైన పండ్లు, కూరగాయలు తీసుకుంటే దాహాన్ని తీర్చేస్తాయి. ఇవే కాదు కొబ్బరి నీళ్ళు, పుచ్చకాయ, మజ్జిగ, కొత్తిమీర ఆకులు, పుదీనా ఆకులు, కీరదోస తీసుకున్నా మంచిది. కొబ్బరి నీళ్ళు తీసుకోవడం వల్ల శరీరం కోల్పోయిన ఎలక్ట్రోలైట్స్ ని తిరిగి భర్తీ చేస్తుంది. తక్షణ శక్తిని అందిస్తుంది.

# టాలీవుడ్ డైరెక్టర్‌తో డేటింగ్ రూమర్స్? ఆ హీరోతో రిలేషన్‌లో ఉన్నానంటూ హీరోయిన్ ట్విస్ట్!





చిత్ర పరిశ్రమలో బ్యాచిలర్ లైఫ్‌ను ఎంజాయ్ చేస్తున్న నటీనటులంతా ఒక్కొక్కరిగా మ్యారేజ్ లైఫ్‌లోకి ఎంట్రీ ఇస్తున్నా. టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు ఈ ట్రెండ్ కొనసాగుతోంది. ఎప్పటి నుంచో ప్రేమాయణం సాగిస్తున్న అమ్మాయిలంతా తమ పార్ట్‌నర్స్, కాబోయే భర్తలను పరిచయం చేస్తున్నారు. తాజాగా ఈ లిస్ట్‌లోకి తమిళ నటి బ్రిగిదా సాగా ఎంట్రీ ఇచ్చారు. ఈ వివరాల్లోకి వెళితే..

తమిళనాడుకు చెందిన బ్రిగిదా సాగా.. తొలుత ఆహా కళ్యాణం అనే తమిళ సీరియల్‌లో పవి టీచర్‌గా బాగా ఫేమస్ అయ్యారు. ఈ పాపులారిటీతో సినీరంగం నుంచి ఆమెకు అవకాశాలు వచ్చాయి. 2019లో అయోగ్య అనే సినిమాతో వెండితెర మీదకి అడుగుపెట్టారు బ్రిగిదా. ఆ తర్వాత వర్మా, మాస్టర్ సినిమాలలో నటించారు. వెళన్, ఇరవిన్ నిజాల్, గరుగన్, కొజిపణ్ణై చెల్లాదురై, మార్గాన్, ఇడ్లీ కడాయ్, హాట్ స్పాట్ సినిమాలతో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నారు. సింధూరం, పెదకాపు పార్ట్ 1 సినిమాలతో తెలుగు వారిని కూడా ఆకట్టుకున్నారు.

అందరు హీరోయిన్ల మాదిరిగానే బ్రిగిదాపైనా పలు రూమర్స్ వచ్చాయి. ప్రధానంగా తెలుగు డైరెక్టర్, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు ఫేమ్ శ్రీకాంత్ అడ్డాలతో బ్రిగిదా రిలేషన్‌లో ఉన్నారంటూ అప్పట్లో వార్తలు వైరల్ అయ్యాయి. తెలుగు, తమిళ ఇండస్ట్రీలలో వీరి వ్యవహారం చర్చనీయాంశమైంది. శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో తెరకెక్కిన పెదకాపు సినిమాలో బ్రిగిదా సాగా నటించారు. ఈ సమయంలో వీరిద్దరి మధ్య ఏర్పడిన పరిచయం ప్రేమగా మారి ఇద్దరూ రిలేషన్‌లో ఉన్నట్లు గాసిప్స్ వైరల్ అయ్యాయి. అయితే ఇద్దరిలో ఎవరూ దీనిపై స్పందించలేదు.

కానీ తమిళ దర్శకుడు, నటుడు పార్థిబన్ అప్పట్లోనే బ్రిగిదా- శ్రీకాంత్ అడ్డాల వ్యవహారంపై ఘాటు వ్యాఖ్యలు చేస్తూ మీడియాపై మండిపడ్డారు. ఇదంతా ఒట్టిదేనని, వీరిద్దరి మధ్య ఎలాంటి బంధం లేదని తేల్చేశారు. శ్రీకాంత్ సతీమణి రాగసుధను తానే కోలీవుడ్‌కి పరిచయం చేశానని, ఇలాంటి వాటిని ఆమె అస్సలు పట్టించుకోదేదని పార్థిబన్ తేల్చేశారు. దాంతో శ్రీకాంత్ అడ్డాల- బ్రిగిదాల రిలేషన్ వార్తలకు చెక్ పడింది. ఇద్దరూ ఎవరి సినిమాలతో వారు బిజీగా ఉన్నారు. ఈ క్రమంలో బ్రిగిదా సాగా సైలెంట్‌గా షాకిచ్చారు. తాను ఒకరితో రిలేషన్‌లో ఉంటున్నానని, ప్రియుడితో ఉన్న ఫోటోను షేర్ చేశారు.

తమిళ నటుడు, యువ హీరో అనంత్ రామ్‌తో తాను రిలేషన్‌లో ఉన్నట్లు తాజాగా ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వెల్లడించారు బ్రిగిదా. నా చిన్నప్పుడు అందమైన ప్రేమకథలు కేవలం సినిమాలలో ఉంటాయేమో అనుకునే దానిని, కానీ జీవితం నా కోసం అద్భుతమైన, అందమైన కథ రాసింది. నా ఫిలిం జర్నీలో నా లాంటి అభిరుచులు, కలలు ఉన్న అనంత్ నాకు తారసపడ్డాడు. స్నేహంతో మొదలైన మా బంధం ఇప్పుడు ప్రేమ వరకు వచ్చింది. అంతేకాదు.. మేమిద్దరం ఐ లవ్ యూ అని చెప్పుకుని వదిలేసే రకం కాదంటూ బ్రిగిదా రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతుండగా.. సినీ ప్రముఖులు, అభిమానులు, సన్నిహితులు బ్రిగిదా- అనంత్ రామ్ జోడీకి శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. త్వరలోనే గుడ్ న్యూస్ చెప్పాలంటూ ఆకాంక్షిస్తున్నారు. అనంత్ రామ్ కూడా చిన్నా చితకా సినిమాలలో ఇప్పుడిప్పుడే నిలదొక్కుకునే యత్నాల్లో ఉన్నాడు.




# హైదరాబాద్‌లో సల్మాన్ ఖాన్ సందడి.. నయనతార ఎంట్రీతో పెరిగిన అంచనాలు!




బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ మోస్ట్ అవేటెడ్ ప్రాజెక్ట్ 'ఎస్ఎజ63' షూటింగ్ ఈ వారమే హైదరాబాద్‌లో మొదలు కానుంది. ఈ భారీ షెడ్యూల్ కోసం దర్శకుడు వంశీ పైడిపల్లి ఇప్పటికే నగరంలోని కీలక లొకేషన్లను ఫైనలైజ్ చేశారు. సల్మాన్ రాక కోసం ఇక్కడి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. బాలీవుడ్, టాలీవుడ్ కలయికలో వస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్ సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. తమ నగరంలోనే ఇంత పెద్ద సినిమా షూటింగ్ జరుగుతుండటంతో స్థానిక సినీ ప్రియులు ఖుషీ అవుతున్నారు. షూటింగ్ షెడ్యూల్‌ను పక్కాగా ప్లాన్ చేసిన చిత్ర యూనిట్, ఈ వారాంతంలో పనులన్నీ పూర్తి చేసింది. ఈ సినిమా కోసం లేడీ సూపర్ స్టార్ నయనతార తన బిజీ కాల్ షీట్ నుంచి ప్రత్యేకంగా డేట్స్ కేటాయించారు. ఆమె రాకతో ఈ పాన్-ఇండియా ప్రాజెక్ట్‌కు మరింత స్టార్ వాల్యూ పెరిగింది. షూటింగ్ స్పాట్స్ దగ్గర ఫ్యాన్స్ రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ పోలీసులు కూడా ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. హీరోయిన్ డేట్స్ విషయంలో ఉన్న సస్పెన్స్‌కు ఈ అప్‌డేట్‌తో తెరపడింది.

నగరంలోని ఐకానిక్ లొకేషన్లతో పాటు ప్రైవేట్ స్టూడియోల్లో భారీ యాక్షన్ సీక్వెన్స్‌లను చిత్రీకరించనున్నారు. దాదాపు మూడు వారాల పాటు ఈ షెడ్యూల్ కొనసాగనుంది. సల్మాన్ ఖాన్ లుక్ లీక్ అవ్వకుండా చిత్ర యూనిట్ కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకుంటోంది. సినిమా ఫస్ట్ హాఫ్‌కు ఈ షెడ్యూల్ వెన్నెముక లాంటిదని తెలుస్తోంది. ఇప్పటికే స్టంట్ కోఆర్డినేటర్లు, నటీనటులు హైదరాబాద్ చేరుకుని రిహార్సల్స్ మొదలుపెట్టేశారు. షూటింగ్ కోసం సిద్ధమైన నయనతార సల్మాన్ గ్లోబల్ స్టార్‌డమ్, వంశీ పైడిపల్లి మేకింగ్ స్టైల్ కలిసి ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇవ్వనున్నాయి. సౌత్ ఇండియన్ నేటివిటీ మిస్ అవ్వకుండా మేకర్స్ ప్రతి ఫ్రేమ్‌ను జాగ్రత్తగా డిజైన్ చేస్తున్నారు. సల్మాన్-నయనతార జోడీ మధ్య కెమిస్ట్రీ ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ఈ కాంబినేషన్ సౌత్ మార్కెట్‌లో సినిమాకు భారీ ఓపెనింగ్స్ తెచ్చిపెడుతుందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. నయనతార ఈ ప్రాజెక్ట్‌లో ఉండటం దక్షిణాది రాష్ట్రాల్లో సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. లోకల్ టెక్నీషియన్లతో సందడి సినిమాకు పక్కా రీజినల్ ఫ్లేవర్ తీసుకురావడానికి చాలా మంది తెలుగు టెక్నీషియన్లు ఈ ప్రాజెక్ట్‌లో భాగమయ్యారు. వంశీ పైడిపల్లి ఈ చిత్రాన్ని అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో విజువల్ వండర్‌గా తీర్చిదిద్దుతున్నారు. స్థానిక టాలెంట్‌ను ప్రోత్సహించడం ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకత.

# ఆల్ఫా బాక్సాఫీస్ రేస్ ప్రారంభం.. అడ్వాన్స్ బుకింగ్ రెస్పాన్స్ ఎలా ఉందంటే?




బాలీవుడ్ యువ హీరోయిన్లు ఆలియా భట్, శర్వరీ వాఘ్ తమ కొత్త సినిమా 'ఆల్ఫా'తో బాక్సాఫీస్ వద్ద యాక్షన్ మోత మోగించడానికి సిద్ధమయ్యారు. జూన్ 26, 27 తేదీల్లో విడుదలైన కొత్త ప్రోమోలు సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తున్నాయి. జులై 3న విడుదల కానున్న ఈ సినిమా కోసం దేశవ్యాప్తంగా సినీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. యష్ రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో వస్తున్న ఈ చిత్రం ఒక సరికొత్త మలుపుగా నిలవనుంది.

ఈ సినిమాలో ఆలియా, శర్వరీ అత్యంత కఠినమైన పోరాట దృశ్యాల్లో నటించారు. ఒక సూపర్ స్పై పాత్ర కోసం ఆలియా భట్ ఎంతో కష్టపడి శిక్షణ తీసుకుంది. శర్వరీతో కలిసి ఆమె చేసే హై-వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్‌లు ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇవ్వనున్నాయి. ముఖ్యంగా మహిళా ప్రధాన యాక్షన్ సినిమాలను ఇష్టపడే ఆడియన్స్‌ను ఈ చిత్రం భారీగా ఆకట్టుకోనుంది.

ఆల్ఫా అడ్వాన్స్ బుకింగ్ ట్రెండ్స్.. ఇండియా వైడ్ రిలీజ్ డీటెయిల్స్

జులై 3న థియేటర్లలో ఈ సినిమా సందడి మొదలుకానుంది. ఇప్పటికే బుక్‌మైషో, పీవీఆర్ వంటి యాప్స్‌లో అడ్వాన్స్ బుకింగ్ అలర్ట్స్ కనిపిస్తున్నాయి. ఫస్ట్ డే ఫస్ట్ షో టికెట్ల కోసం ఫ్యాన్స్ అప్పుడే పోటీ పడుతున్నారు. మెట్రో నగరాలతో పాటు టైర్-2 సిటీల్లోనూ ఈ సినిమాపై భారీ హైప్ కనిపిస్తోంది.

ఆలియా భట్ 'ఆల్ఫా' తెలుగు వెర్షన్.. ఏపీ, తెలంగాణ స్క్రీన్ అప్‌డేట్స్

తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ సినిమా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. హిందీతో పాటు తెలుగు డబ్బింగ్ వెర్షన్ కూడా భారీ ఎత్తున విడుదల కానుంది. హైదరాబాద్, వైజాగ్ వంటి నగరాల్లో ఐమాక్స్ , పీఎక్స్ఎల్ వంటి ప్రీమియం స్క్రీన్లలో ఈ సినిమాను వీక్షించవచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ప్రేక్షకులకు వరల్డ్ క్లాస్ విజువల్ ఎక్స్‌పీరియన్స్ అందించేలా ప్లాన్ చేస్తున్నారు.

ఆల్ఫా యాక్షన్ డిజైన్.. స్పై యూనివర్స్‌లో సరికొత్త ప్రయోగం

పఠాన్, టైగర్ సిరీస్ వంటి బ్లాక్ బస్టర్ సినిమాల బాటలోనే 'ఆల్ఫా' కూడా రూపొందింది. అయితే, మహిళా స్పైల కోణంలో కథను నడిపించడం ఈ సినిమా ప్రత్యేకత. భారీ బడ్జెట్, విదేశీ లొకేషన్లు, ఖరీదైన స్టంట్స్ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఈ ఏడాది గ్లోబల్ లెవల్లో స్పై జానర్ సినిమాలకు ఈ చిత్రం కొత్త ఊపునిస్తుందని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు.

ఆల్ఫా ఇన్‌స్టాగ్రామ్ ప్రోమోలు.. అప్‌డేట్స్ మిస్ అవ్వకండి

మంచి సీట్లు మిస్ అవ్వకుండా ఉండాలంటే డిజిటల్ ప్లాట్‌ఫామ్స్‌లో టికెట్ రిమైండర్లు సెట్ చేసుకోవడం మంచిది. లేటెస్ట్ అప్‌డేట్స్, సాంగ్ రిలీజ్ వివరాలు, బిహైండ్ ది సీన్స్ వీడియోల కోసం ఆలియా భట్ అఫీషియల్ ఇన్‌స్టాగ్రామ్ పేజీని ఫాలో అవ్వండి. సినిమా రిలీజ్ కంటే ముందే ఎక్స్‌క్లూజివ్ విషయాలను తెలుసుకోవడానికి ఇది ఫ్యాన్స్‌కు మంచి అవకాశం.

# ది బాయ్ మూవీ రివ్యూ అండ్ రేటింగ్

మర్డర్ కేసులో జైలు శిక్ష అనుభవించిన మేరి లుకా (ఫర్జానా పాలథింగల్) జైలులోనే బిడ్డకు జన్మనిస్తుంది. శిక్షాకాలం పూర్తయిన తర్వాత కొడుకు వాసుదేవ్ (ఆదిశేషన్ కేఆర్)తో కలిసి బయటకు వస్తుంది. తమ ఐడెంటిటీ గురించి తెలియకుండా జాగ్రత్త పడుతూ పలు ప్రదేశాల్లో తలదాచుకొనే ప్రయత్నం చేస్తుంది. ఆ క్రమంలో ఓ వృద్ధురాలి సంరక్షణగా చేరుతుంది. అయితే తన కుటుంబానికి దూరంగా బతుకుతున్న వృద్ధురాలి కోరిక మేరకు చనిపోయిన తర్వాత ఆమె పార్థీవ దేహాన్ని తన ఇంటిలోనే పాతిపెడుతుంది. ఈ విషయం తెలుసుకొన్న కొడుకు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మేరిని అరెస్ట్ చేస్తారు. ఆ సమయంలో వాసుదేవ్ స్కూల్ వెళ్లడంతో తల్లి నుంచి విడిపోతాడు

మేరీ లుకా ఏ పరిస్థితుల్లో హత్య కేసులో ఇరుక్కొన్నది? మారు పేర్లతో తల్లి కొడుకులు ఎందుకు రహస్య జీవితాన్ని కొనసాగించారు? తమ గతం గురించి కొడుకు ఎలాంటి కథలు చెప్పింది? తల్లికి కొడుకు ఎలా అండగా నిలుస్తాడు? తల్లితో విడిపోయిన తర్వాత వాసుదేవ్ పరిస్థితి ఏమిటి? వాసుదేవ్ ఎలా పెరిగాడు? తల్లిని వెతకడానికి ఎలాంటి ప్రయత్నాలు చేశాడు? తల్లి ఆచూకీ కోసం ఎవరెవర్నీ కలిశాడు? వాసుదేవ్ లైఫ్‌లో అబ్బాస్ (టొవినో థామస్) పాత్ర ఏమిటి? తల్లి, కొడుకు ఎలా కలిశారు? అనే ప్రశ్నలకు సమాధానమే ఈ సినిమా కథ.

తల్లి, కొడుకుల రహస్య ప్రయాణం, ఐడెంటిటీ తెలియకుండా జాగ్రత్త పడటమనే అంశాలతో కథ చాలా స్లోగా సాగుతుంది. ఈ సినిమా సన్నివేశాల్లో డీటెయిలిటీ ఎక్కువ కావడంతో సినిమా కొంత డాక్యుమెంటరీ టచ్ అనిపిస్తుంది. కాకపోతే 70 ఏళ్ల వృద్ధురాలి క్యారెక్టర్ కథలోకి వచ్చిన తర్వాత కొంత ఫన్‌తో సాగడం ఫీల్‌గుడ్‌గా అనిపిస్తుంది. తల్లి, కొడుకులు విడిపోయిన తర్వాత స్టోరీలో ఎమోషన్స్, సెంటిమెంట్ అంశాలు ఎలివేట్ అయ్యేలా చిదంబరం సినిమాను తెరకెక్కించారు. టొవినో థామస్ అతిథి పాత్రలో కనిపించినప్పటికీ.. సినిమా కథకు అంతగా ఉపయోగపడేలా కనిపించదు. కాకపోతే భావోద్వేగంతో సాగే సినిమాగా ఓ హానెస్ట్ అటెంప్ట్ కనిపిస్తుంది. పెర్ఫార్మెన్స్‌కు స్కోప్ ఉన్న సినిమాగా హృదయాలను టచ్ చేస్తుంది. ఈ సినిమాను కొంత ఓపికగా చూడాల్సిన పరిస్థితి ఉంటుంది.

నటీనటుల పెర్ఫార్మెన్స్ విషయానికి వస్తే.. ఫర్జానా, ఆదిశేషన్ ఇద్దరు మాత్రమే సినిమాను నిలబెట్టారని చెప్పవచ్చు. వారు తమ పాత్రల్లో జీవించడంతో ప్రతీ సన్నివేశం బాగా పండింది. డిఫరెంట్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్‌ను ఫర్జానా చాలా సులభంగా, అలవోకగా పోషించారు. చిన్నవాడైనా పిల్లాడు తన వయసుకు మించిన పరిణతితో ఆకట్టుకొన్నారు. మిగితా పాత్రల్లో కనిపించిన వారు తమ క్యారెక్టర్ల డెప్త్ మేరకు ఫర్వాలేదనిపించారు. ఈ సినిమాకు ప్రధానంగా సినిమాటోగ్రఫి, మ్యూజిక్ పూర్తిస్థాయిలో సపోర్టుగా నిలిచాయి. బ్యాక్ గ్రౌండ్ స్కోరు సన్నివేశాలను ఎమోషనల్‌గా మార్చాయి. ఆటవీ ప్రాంతం, గ్రామీణ ప్రాంతంలో సాగే సినిమా కావడంతో పల్లె, అడవి అందాలను చక్కగా కెమెరాలో బంధించారు. సాధారణంగా భారీ బడ్జెట్ సినిమాలను రూపొందించే కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వెంకట్ కే నారాయణ తొలి ప్రయత్నంగా కంటెంట్ ప్రధానమైన సినిమాతో రావడం కొంత ఆశ్చర్యం కలిగిస్తుంది. అయితే మంచి ఉన్నత నిర్మాణ విలువలతో ఈ సినిమాను అందించారు. చైల్డ్ డ్రామా, మదర్, సన్ రిలేషన్స్, సైకాలజీ సర్వైవల్ థ్రిల్లర్స్ చూడాలనుకొనే వారికి బాలన్: ది బాయ్ చక్కటి ఆప్షన్. కాకపోతే కొంత ఓపికగా చూస్తే మంచి అనుభూతి కలుగుతుంది.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com